క్లుప్తంగా

హెచ్ఐవీతో జాగ్రత్త



ర్యాలీ నిర్వహిస్తున్న సంస్థ సభ్యులు

ఒంగోలు సెంట్రల్: ఎయిడ్స్‌పై అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని గ్రో ప్రాజెక్టు మనేజర్ షేక్ పీరు బాష అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినం పురస్కరించుకుని ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ నివారణ విభాగం సహకారంతో గురువారం అన్నవరప్పాడులో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. గ్రో స్వచ్ఛంద సంస్థ సిబ్బంది లక్ష్మీ ప్రసన్న, వెంకట రమణయమ్మ, అరుణ, భవాని, రమ్యక్రిష్ణ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

430 మందికి వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఒంగోలు సెంట్రల్: శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి రిలీజియస్ ట్రస్ట్, ఆలూరి మల్టీ స్పెషాలిటీ వైద్యశాల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో 430 మందికి వైద్యులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు సంస్థ డైరెక్టర్ డాక్టర్ సాయి గణేష్ తెలిపారు. వైద్యుడు ఏపీ సుందర రావు, చల్లా వెంకటేశ్వరరావు తదితరులు సేవలందించారు.

విద్యార్థులకు ఐరన్ టాబ్లెట్లు పంపిణీ



టాబ్లెట్ల పంపిణీని పర్యవేక్షిస్తున్న ఎంఈఓ-1, 2

చీమకుర్తి: మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక, యూపీ, హైస్కూళ్లలోని విద్యార్థులకు గురువారం వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో ఐరన్ ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎంఈఓలు పర్యవేక్షించారు. పల్లామల్లిలోని జిల్లా పరిషత్ హైస్కూలులో ఎంఈఓ-1, 2 ఎస్.వెంకటేశ్వర్లు, కే శివాజీ ఆధ్వర్యంలో హైస్కూలు హెచ్ఎం రాంబాబు సమక్షంలో విద్యార్థులకు టాబ్లెట్లు అందించారు. విద్యార్థుల్లో బలహీనతను తొలగించి ఆరోగ్యంగా ఉండేందుకు టాబ్లెట్లు దోహదపడతాయని తెలిపారు.

ప్రకృతి వ్యవసాయం అభినందనీయం



పరిశీలిస్తున్న జిల్లా ప్రాజెక్టు మేనేజర్

ఒంగోలు సెంట్రల్: కుటుంబానికి అవసరమైన అన్ని కూరగాయలు, ఔషధ మొక్కలను ప్రకృతి వ్యవసాయంతో పండించటం అభినందనీయమని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సుభాషిణి అన్నారు. మండలంలోని సూరారెడ్డి పల్లెలో పద్మావతి అనే రైతు ఒక ఎకరాలో మినుము, కంది, మిరప, వంగ, టమెటో, చిక్కుడు, బీర, సొర్ర, చిక్కుడతో పాటు పలు కూరగాయలు, పెంచటం ఎంతో ఆసక్తి కరమన్నారు.

పలు అభివృద్ధి పనులకు ఆమోదం



అజెండా వివరాలు వెల్లడిస్తున్న కమిషనర్

చీమకుర్తి: చీమకుర్తి మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మి అధ్యక్షతన గురువారం చీమకుర్తి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మున్సిపాలిటీ పరిధిలో చేపట్టనున్న సైడు కాలువలు, సిమెంట్ రోడ్లు, ఇతర సాంకేతికపరమైన బిల్లుల చెల్లింపులకు పాలకవర్గం సభ్యులు ఆమోదం తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గురజాడకు ఘన నివాళి

ఒంగోలు సెంట్రల్: సమాజ పురోగమనానికి మహిళా అభ్యున్నతికి తన జీవితాన్ని త్యాగం చేసిన మహానుభావుడు గురజాడ అప్పారావు అని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి అన్నారు. సత్యనారాయణపురం ఆంధ్ర హైస్కూల్‌లో గురువారం గురజాడ అప్పారావు 108 వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఐద్వా నాయకులు పి. పద్మ, సుమతి పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం

● ఎమ్మెల్యే టీజేఆర్, మేయర్ గంగాడ పిలుపు



పేర్నమిట్టలో సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు, మేయర్ గంగాడ సుజాత

చీమకుర్తి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా గెలిపించుకుందామని సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు, ఒంగోలు నగరపాలక సంస్థ మేయర్ గంగాడ సుజాత వైఎస్సార్ సీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పేర్నమిట్ట శాంతినగర్ సచివాలయం పరిధిలో గురువారం రాత్రి నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు గతంలో ఏ ముఖ్యమంత్రి అందించలేదన్నారు. ఈ సంక్షేమ పథకాలన్నీ నిరంతరం కొనసాగాలంటే తిరిగి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని అన్నారు. శాంతి నగర్ కార్పొరేషన్ డివిజన్ పరిధిలో ఇప్పటి వరకు రూ.21 కోట్ల విలువైన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అందించారని వివరించారు. అనంతరం వైఎస్సార్ సీపీ జెండా, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ నూకతోటి మస్తానమ్మ-ఈశ్వరరావు, 39వ డివిజన్ కార్పొరేటర్ గోలి లక్ష్మీకోటేశ్వరమ్మ-తిరుపతిరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ఇనగంటి పిచ్చిరెడ్డి, స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఒంగోలు సబర్బన్: రాష్ట్రానికి ఎక్కువ కాలం ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఒంగోలు మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు రాయపాటి అంకయ్య అన్నారు. స్థానిక ఒంగోలు నగరంలోని 5వ డివిజన్‌లో "జగనే ఎందుకు కావాలి" కార్యక్రమం గురువారం నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ ఎందేటి పద్మావతి రంగారావు అధ్యక్షతన గోపాల్ నగర్ ఎక్స్‌టెన్షన్ గడ్డికయ్యల్లో నిర్వహించారు. రాయపాటి అంకయ్య మాట్లాడుతూ రాష్ట్రం సమగ్ర అభివృద్ధి దిశగా అడుగులు ముందుకు వేయాలంటే ఎక్కువ కాలం ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సేవలు ఎంతో అవసరమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అగ్రవర్ణ పేదలను గుర్తించిమరీ ఇంటి పెద్ద కుమారునిగా ఆదుకోవటం ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రికీ సాధ్యం కాలేదన్నారు. 14 సంవత్సరాలు ఇండస్ట్రీ అని చెప్పుకునే చంద్రబాబు నాయుడుకే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు చూసి వెన్నులో వణుకు పుడుతోందని అభివర్ణించారు. ఎంతకాలం ముఖ్యమంత్రి చేశామా అని గొప్పలు చెప్పుకోవటం కాదు పేదలకు విద్య, వైద్యంతో పాటు వాళ్ళ అవసరాలను గుర్తెరిగి ప్రభుత్వాలు అండగా ఉంటేనే ఆ నేతలు ప్రజల మనస్సుల్లో శాశ్వతంగా నిలిచిపోతారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు అన్ని పేర్లు చెప్పటానికే పదిహేను నిమిషాలు పడుతుందని చెప్పారు. అంటే ఆయన చేస్తున్న సంక్షేమం ఏ స్థాయిలో ఉందో ప్రజలు అర్థం చేసుకుంటున్నారన్నారు. ఈ సందర్భంగా 5వ డివిజన్‌లో సంక్షేమ, అభివృద్ధికి సంబంధించి ఇప్పటి వరకు ఎంత ప్రభుత్వం ఖర్చు చేసిందో అన్ని లెక్కలతో కూడిన బోర్డును 5వ డివిజన్ ఎందేటి పద్మావతి రంగారావు ఆవిష్కరించారు. అనంతరం డివిజన్‌లో ఇంటింటికీ తిరిగి రాష్ట్రానికి జగన్ ఎందుకు అవసరమో ప్రతి ఒక్కరికీ విపులీకరించారు. వలంటీర్లు, గృహ సారథులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాల గురించి ఇంటింటికీ తిరిగి చెప్పాలని సూచించారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ డీఈ రఘురాం, ఏఈ సుప్రజ, గోపాల్ నగర్-1 వార్డు సచివాలయం సిబ్బంది, తాళ్ళపాలెం శ్రీనివాసరావు, జాజుల కృష్ణ, డివిజన్ అధ్యక్షుడు చదలవాడ సత్యనారాయణ, చాపల హనుమంత రావు, రావులపల్లి శ్రీకాంత్, వాకా తిరుమల, కేబీ శ్రీను, జమ్ము శ్రీకాంత్, సీహెచ్ మనుమంతరావు, పి.మోహన రావు, ఏ.విజయలక్ష్మి, ఎం.విజయలక్ష్మి, ఏ.వీరాంజనేయులు పాల్గొన్నారు.

ఒంగోలు రూరల్ : మండువవారి పాలెంలో వై నీడ్ జగనన్న కార్యక్రమం గురువారం జరిగింది. వైఎస్సార్‌సీపి నాయకులు వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు పర్యవేక్షించగా ఒంగోలు ఎంపీపీ పల్లపోలు మల్లికార్జున రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలే ప్రజల ఆర్థిక స్థితి గతులను మార్పు తీసుకొస్తాయన్న ఉద్దేశంతో అమలు చేశారన్నారు. దశాబ్దాలుగా భూమి లేని నిరుపేదలకు కుల మతాలకతీతంగా ఇళ్ల పట్టాలు మంజూరు చేసి నిర్మించుకోలేని నిరుపేదలకు ఇళ్ళ నిర్మాణాలు పూర్తిచేసుకునే అవకాశం కల్పించారని చెప్పారు. మౌలిక వసతులతోకూడిన జగనన్న కాలనీలు రాష్ట్ర చరిత్రలోని ఓ చరిత్రగా నిలిచిపోతుందన్నారు. నిరుద్యోగ సమస్య దశాబ్దాలుగా ఉన్నా గత ప్రభుత్వాలు విఫలమైనా సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి లక్షా నలభై వేలకు పైగా ఉద్యోగాలను కల్పించడం వారికి వెంటనే పర్మినెంటు ఉద్యోగులుగా మార్చడం దేశచరిత్రలోనే ప్రథమం అన్నారు. గతంలో ఒక కులధృవీకరణ గానీ, పట్టాదారు పాసుపుస్తకం కానీ కావాలంటే జన్మభూమి కమిటీ సభ్యుల ఇళ్ల వద్ద పడిగాపులు గాసే దుస్థితి పోయి వలంటీర్, సచివాలయ వ్యవస్థ ద్వారా దరఖాస్తు చేసిన ఒక రోజులోనే ధ్రువీకరణ పత్రాలు పొందే అవకాశం వచ్చిందన్నారు. సంక్షేమ పథకాల్లో భాగంగా నాడు-నేడుతో పాఠశాలలు, వైద్యశాలల అభివృద్ధి, అమ్మఒడి, విద్యాదీవెన , విదేశీ విద్యకల్పించడం ద్వారా విద్యారంగానికి పెద్దపీట వేసారన్నారు. సంక్షేమ పథకాల్లో రైతు భరోసా, ధాన్యం కొనుగోలు, సబ్సిడీ ఎరువులు, మందులు , చేతి పనివారికి ఆసరా, ఒంటరి మహిళలకు ఉపాధి కల్పనతో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం ద్వారా ప్రజల మనసు చూరగొన్నారన్నారు. ప్రతి గ్రామంలో రైతు భరోసా, సచివాలయాలు, క్లీనిక్‌ల ఏర్పాటు ద్వారా ప్రజల ముంగిట ప్రభుత్వం ఏర్పడిందన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు రానున్న ఎన్నికల్లో మరో సారి జగనన్నను గెలిపించడం ద్వారా సంక్షేమ పథకాలతో పాటు ప్రభుత్వ పథకాలు కొనసాగుతాయన్నారు. బోర్డును ఎంపీపీ, ఈఓపీఆర్డీ, నాయకులు వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, సునీల్ ఆవిష్కరించారు.

వైఎస్సార్ సీపీ శ్రేణులు కష్టపడి పనిచేయాలి

● ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి పిలుపు

మద్దిపాడు: సీఎం జగనన్న మరోసారి ముఖ్యమంత్రి కావాలని, అందుకు వైఎస్సార్ సీపీ శ్రేణులంతా కృషి చేయాలని ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి పిలుపునిచ్చారు. మద్దిపాడు మండలంలోని ఇనమనమెళ్లూరు గ్రామంలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అర్హులందరికీ పథకాలు అందిస్తూ ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని అన్నారు. జగనన్న పాలనలో పేద, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి జరుగుతోందని, అట్టడుగు వర్గాలకు మేలు చేకూరుతోందని అన్నారు. ప్రజలకు మేలు జరిగితేనే నాకు ఓటు వేయండని అడుగుతున్న దమ్మున్న ముఖ్యమంత్రి జగనన్న అని అన్నారు. ప్రతి గడపలో ఏదోక విధంగా మేలు జరిగిందని వివరించారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ భవనాలు ఏర్పాటయ్యాయన్నారు. సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి దానికి అనుసంధానంగా వలంటీర్లను నియమించి అన్ని రకాల సేవలను గ్రామంలోనే ఇళ్ల వద్దకే అందిస్తున్నారని తెలిపారు. ఒకటో తేదీనే పెన్షన్లు తీసుకుని వలంటీర్లు ఇంటికి వస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో పంచాయతీ కార్యాలయాల వద్ద పెన్షన్ కోసం వృద్ధులు సైతం పడిగాపులు కాసేవారని గుర్తుచేశారు. ప్రస్తుతం ఒక్క ఇనమనమెళ్లూరు గ్రామంలోనే డీబీటీ, నాన్‌డీబీటీ ద్వారా 29,92,88,235 రూపాయల లబ్ధిచేకూరిందని తెలిపారు. ఇవి కాక మరో రెండు కోట్లతో కాలువలు, సీసీ రోడ్లు వచ్చాయన్నారు. డొంక బాటలు బాగుపడ్డాయని తెలిపారు. ముందుగా పథకాల పట్టికను ఆవిష్కరించారు. అనంతరం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ జెండా అవిష్కరించి గ్రామంలోని ప్రజలకు జగనన్న ముఖ్యమంత్రిగా మరోమారు రావాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ ముందుకు సాగారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మండవ అప్పారావు, వైస్ ఎంపీపీ పైడిపాటి వెంకట్రావు, సీనియర్ నాయకులు తేళ్ల పుల్లారావు, గుడ్డపాతల రవి, సర్పంచ్ బొమ్మల రామాంజనేయులు, ఇనమనమెళ్లూరు సర్పంచ్ ఏకుల ఏడుకొండలు, ఎంపీటీసీ సభ్యుడు వాకా కోటిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కుంచకారు వెంకటేశ్వర్లు, ఆకుల శిరీష, శ్రీనివాసరావు, నైనాల శ్రీనివాసరావు, ముంగమూరి హరిబాబు, దేవరపల్లి శేషిరెడ్డి, గడ్డె జాలయ్య, వాకా శ్రీనివాస రెడ్డి, బత్తుల సుబ్బయ్య, కోటు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి

నాగులుప్పలపాడు: అన్ని వర్గాలకు మేలు చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కండ్లగుంట సచివాలయం పరిధిలో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు.

తొలుత సచివాలయం పరిధిలోని ఒమ్మెవరం, కండ్లగుంట గ్రామ ప్రజలకు అందిన సంక్షేమ పథకాల లబ్ధి బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జగనన్న చేసిన మంచి పనులను ప్రతి ఇంటికి తెలియజేయాలన్నారు. గ్రామ సచివాలయం వద్ద పార్టీ జెండా ఆవిష్కరించి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోలవరపు శ్రీమన్నారాయణ, లిడ్‌క్యాప్ స్టేట్ డైరెక్టర్ కంచర్ల సుధాకర్, గ్రామ సర్పంచ్ పల్లెర్ల అంజిరెడ్డి, ఎంపీటీసీలు పాలపర్తి రత్తయ్య, పొద పవన్, ఘట్టమనేని అశోక్, గండు వెంకట్రావు, అంజిరెడ్డి, వీరస్వామిరెడ్డి, పాలపర్తి మధు, తదితరులు పాల్గొన్నారు.

కొత్తపట్నం: సంక్షేమ పథకాలు అమలు కావాలంటే మళ్లీ సీఎం జగనన్నే రావాలని సర్పంచ్ కొండూరి పోలమ్మ అన్నారు. బోర్డును గురువారం ఆవిష్కరించారు. మత్స్యకారులకు విరామ సమయంలో రూ.4 వేల నుంచి రూ.10 పెంచారని, ఆయిల్ సబ్సిడీ పెంచడం, వేట సాగించేటప్పుడు ప్రమాదశావత్తు మరణిస్తే రూ.10 లక్షలు బీమా పెంచడం వంటివి అమలు చేశారన్నారు. గోవిందు, పంచాయతీ కార్యదర్శి వంశీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రావూరు అంకయ్య, ఎందేటి పద్మావతి రంగారావు



ఇనమనమెళ్లూరు సచివాలయంలో పథకాలు, లబ్ధిదారుల పట్టికను ప్రదర్శిస్తున్న ఎంపీపీ అరుణ, అప్పారావు, నాయకులు



మాట్లాడుతున్న ఎంపీపీ మల్లికార్జున రెడ్డి



కండ్లగుంటలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ అంజమ్మ కృష్ణారెడ్డి

మాగుంట వర్ధంతికి భారీ ఏర్పాట్లు

● పీవీఆర్‌లో సిద్ధమైన వేదిక
● నివాళులర్పించేందుకు వచ్చే ప్రజానీకానికి అన్న ప్రసాదం సిద్ధం
● ఏర్పాట్లు పరిశీలించిన ఎంపీ మాగుంట



వంటలు పరిశీలిస్తున్న ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి

ఒంగోలు: ఒంగోలు మాజీ ఎంపీ మాగుంట సుబ్బరామి రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం నగరంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించేందుకు మాగుంట కుటుంబీకులుతో పాటు మాగుంట అభిమానులు పలు ఏర్పాట్లు చేపట్టారు. గురువారం సాయంత్రం ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి స్థానిక పీవీఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న కార్యక్రమంలో భాగంగా పిండి వంటలను పరిశీలించారు. అనంతరం ఒంగోలు డీఎస్పీ నారాయణస్వామిరెడ్డితో వర్ధంతి కార్యక్రమానికి వచ్చే నాయకులు, అభిమానులకు ఇబ్బంది లేకుండా భద్రతా ఏర్పాట్లు ఉండాలని సూచించారు. అదే విధంగా అన్నప్రసాద వితరణ వద్ద కూడా భక్తులు పూర్తి ప్రశాంతతో భుజించేలా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మీడియాతో మాట్లాడుతూ మాగుంట సుబ్బరామన్న భౌతికంగా దూరమై ఇప్పటికి 28 ఏళ్ల అవుతున్నా.. నేటికీ ఆయన లేని లోటును జీర్ణించుకోలేకపోతున్నామన్నారు. తమ సోదరుడు సుబ్బరామన్న ఒంగోలు ఎంపీగా గెలిచే సమయానికి జిల్లా వెనుకబాటు తనం, మరో వైపు తాగునీటి ఇబ్బందులు మిక్కిలిగా ఉండేవన్నారు. ఆయన వాటిని రూపుమాపేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టి అపరభగీరథునిలా ప్రజలకు అండగా నిలిచి సొంత ట్యాంకర్లను ఏర్పాటు చేసి దాహార్తి తీర్చారన్నారు. మరో వైపు వెనుకబాటు రూపు మాపాలంటే అందుకు విద్యాభివృద్ధే కారణమని భావించి అప్పట్లోనే విద్యాసంస్థలను వెనుక బడిన ప్రకాశం జిల్లాతోపాటు నెల్లూరు జిల్లాలోని పలు ప్రాంతాల్లో కూడా ఏర్పాటు చేశారన్నారు. ఆయన ఆశయాలే తమకు స్ఫూర్తి అని అందుకే ఆయన ఆశయాలను నేటికీ కొనసాగిస్తున్నామన్నారు. శుక్రవారం నగరంలోని పీవీఆర్ పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న సుబ్బరామన్న వర్ధంతి కార్యక్రమంలో ప్రజలు మిక్కిలిగా పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అయినాబత్తిన ఘనశ్యాం, బెల్లం సత్యన్నారాయణ, తాతా ప్రసాద్, ఆత్మీయ బ్రహ్మయ్య, ఇంద్రసేనారెడ్డి ఉన్నారు.

నేటి కార్యక్రమాలు ఇలా..

ఒంగోలు: నగరంలో శుక్రవారం దివంగత ఎంపీ మాగుంట సుబ్బరామి రెడ్డి వర్ధంతి కార్యక్రమాలు జరగనున్నాయి. ఉదయం 8 గంటలకు రాంనగర్‌లోని ఎంపీ మాగుంట కార్యాలయంలో, 8.40గంటలకు అభిలాష్ సెంటర్‌లో, 8.50 గంటలకు రైల్వే స్టేషన్ రోడ్డులో మాగుంట సుబ్బరామిరెడ్డి విగ్రహాలకు పుష్పాలంకరణ కార్యక్రమం ఉంటుంది. 9.30 గంటల నుంచి స్థానిక పీవీఆర్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో వర్ధంతి కార్యక్రమాలు ప్రారంభం అవుతాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతుతాయి. ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కవి సమ్మేళనం, అనంతరం పోలీసు బ్యాండుతో సుబ్బరామన్నకు నివాళులర్పిస్తారు. మాగుంట విద్యా సంస్థల్లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు గోల్డ్‌మెడల్స్, సర్టిఫికెట్లు బహూకరణ కార్యక్రమం ఉంటుంది. మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, వివిధ పార్టీల ప్రముఖులు, అధికారులు, ప్రముఖులు పాల్గొంటున్నట్లు మాగుంట కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి బుధవారం తెలిపారు.

షాదీఖానా నిర్మాణ పనులు పరిశీలించిన బాలినేని



షాదీఖానాను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే,మాజీ మంత్రి బాలినేని, మేయర్ గంగాడ సుజాత

ఒంగోలు సబర్బన్: నగరంలోని కొత్త కూరగాయల మార్కెట్ వద్ద నిర్మాణంలో ఉన్న షాదీఖానా పనులను ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులు జరుగుతున్న తీరును కాంట్రాక్టర్‌ను, ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావును అడిగి తెలుసుకున్నారు. షాదీఖానా కోసం విడతల వారీగా దాదాపు రూ. 5.13 కోట్లు ఖర్చు చేసినట్లు అధికారులు వివరించారు. పనులు వేగంగా చేపట్టాలని కాంట్రాక్టర్‌ను, ఇంజినీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. అనంతరం ఆర్టీసీ డిపోకు తూర్పు వైపున ఉన్న ఒంగోలు మున్సిపల్ కళాక్షేత్రం స్థలాన్ని కూడా పరిశీలించారు. 2005 సంవత్సరంలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి కళాక్షేత్రం నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. అయితే అప్పటి నుంచి కోర్టు వివాదాల వలన నిర్మాణ పనులు చేపట్టలేదని అధికారులు బాలినేనికి వివరించారు. అయితే కళాకారులు కొందరు వివాదంలేని స్థలం అందులో కొంత ఉందని దాంట్లో ఓ పెద్ద షెడ్డు నిర్మాణం చేపడితే కళాకారులు తమ కార్యకలాపాలు చేసుకుంటారని కళాకారులు బాలినేని దృష్టికి తీసుకొచ్చారు. అందులో భాగంగా వివాదాలకు సంబంధించిన పూర్తి వివరాలను తనకు వెంటనే తెలియజేయాలని కమిషనర్‌ను ఆదేశించారు.కార్పొరేటర్ బేతంశెట్టి శైలజ హరిబాబు, వైఎస్సార్ సీపీ మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షుడు ఎస్‌డి.జలీల్ బాషతో పాటు పలువురు పాల్గొన్నారు.

పేస్‌లో ఉచిత కంటి పరీక్షలు



కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ఒంగోలు: స్థానిక పేస్ ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులకు గురువారం కాలేజీలో కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. స్థానిక స్మార్ట్ విజన్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఈ నేత్ర శిబిరం జరిగింది. డాక్టర్ నాగమాధురి, వారి బృందం ఆధ్వర్యంలో 3 రోజుల పాటు కాలేజీలోని అధ్యాపక, అధ్యాపకేతర విద్యార్థులకు ఈ పరీక్షలు నిర్వహించారు. కంటి ఆరోగ్యం కోసం డాక్టర్ నాగమాధురి తగు సూచనలుచేశారు. తాజా ఆకుకూరలు, విటమిన్ ఏ, పాలు తీసుకోవాలని సూచించారు. లాప్‌ట్యాప్‌లు, కంప్యూటర్లు ఎక్కువుగా వినియోగించరాదని, ఒక వేళ వినియోగం తప్పనిసరి అయితే ఆ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు. కాటరాక్ట్, లేజర్ ట్రీట్‌మెంట్ గురించి తెలిపారు. కాలేజీ సెక్రటరీ, కరస్పాండెంట్ ఎం.శ్రీధర్, ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి, డీన్‌ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఆర్. వీరాంజనేయులు, ఏవో రమణబాబు, హెల్త్ వాచ్ కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ పి.బ్రహ్మం ఆధ్వర్యంలో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.

అంబేడ్కర్ ఆశయాలు స్ఫూర్తిదాయకం

● సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు



అంబేడ్కర్ గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు

చీమకుర్తి: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకమని సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు అన్నారు. గురువారం పేర్నమిట్ట శాంతినగర్‌లోని అంబేడ్కర్ స్మృతివనం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో జ్ఞానానికి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఒక ఐకాన్‌గా నిలిచారని, యువత ఆయన మార్గాన్ని అనుసరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, స్థానిక కార్పొరేటర్లు నూకతోటి మస్తానమ్మ-ఈశ్వరరావు, గోలి లక్ష్మీకోటేశ్వరమ్మ, ఏఎంసీ మాజీ చైర్మన్ ఇనగంటి పిచ్చిరెడ్డి, అంబేడ్కర్ గ్రంథాలయ ప్రతినిధి నూకతోటి రవికుమార్, అంబేడ్కర్ గ్రంథాలయ సభ్యులు పాల్గొన్నారు.

ఘర్షణలను అరికట్టాలి

ఒంగోలు సెంట్రల్: సీపీఎం జిల్లా కమిటీ సమావేశం గురువారం రాష్ట్ర కమిటీ సభ్యులు పూనాటి ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు వద్ద తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర పోలీసులు పడుతున్న ఘర్షణలను అరికట్టాలని కోరారు. ఈనెల 5న రైతు, వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు ఆందోళలకు పిలుపు నిచ్చారు. సయ్యద్ హనీఫ్, జి.వి కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, ఆంజనేయులు, సోమయ్య, రమేష్, వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధి దిశగా 36వ డివిజన్

ఒంగోలు సబర్బన్: నగరంలోని 36వ డివిజన్‌లో సంక్షేమ, అభివృద్ధి పనులు ఘనంగా జరిగాయని డివిజన్ కార్పొరేటర్ ధాకా సుజాత హనుమా రెడ్డి పేర్కొన్నారు. సచివాలయం పరిధిలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వేదిక వద్ద డివిజన్‌లో సంక్షేమ, అభివృద్ధి పథకాలకు సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. పేదలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేవిధంగా జగన్, పాలన సాగిస్తున్నారన్నారు. రంగారాయుడు చెరువు అభివృద్ధికి దాదాపు రూ.70 లక్షలకు పైగా వెచ్చించామని వెల్లడించారు. మున్సిపల్ ఏఈఈ చంద్రశేఖర్, అసిస్టెంట్ భాస్కర్, సచివాలయం అడ్మిన్ వనజ, వెల్ఫేర్ శ్రావణి, పార్టీ నాయకులు ఘంటా రామానాయుడు, బి.మురళి, ప్రసాదు, శంకర రెడ్డి, హరీష్, సుబ్బారావు, సురేష్, రవి పాల్గొన్నారు.



బోర్డును ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ ధాకా సుజాత హనుమారెడ్డి, గంటా రామానాయుడు

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 25431
ఒంగోలు డివిజన్
90102 24456 90103 57744
90102 02762 90102 02856
Office mail : sakshiongads@gmail.com